క్లుప్తంగా

బాధిత కుటుంబానికి తోడుగా..



వాకతిప్పలో అప్పన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కొత్తపల్లి: మండలంలోని వాకతిప్ప గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు రాపర్తి అప్పన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. పిఠాపురం వైఎస్సార్ సీపీ ఇంచార్జి వంగా గీత ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని సోమవారం మండల వైఎస్సార్ సీపీ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 75 కేజీలు బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. పరామర్శించిన వారిలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, సర్పంచ్ పాలని దొరబాబు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షుడు గోపి హరిబాబు, రాపర్తి శ్రీను తదితరులు ఉన్నారు.

11న వికాసలో ఇంటర్వ్యూలు

కాకినాడ సిటీ: వికాస ఆధ్వర్యంలో ఈనెల 11న బుధవారం వికాస కార్యాలయంలో అనంతపురంలోని హ్యుండయ్ గ్లోవిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో టెక్నీషియన్ ఉద్యోగానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు సోమవారం తెలిపారు. ఈ ఉద్యోగానికి ఐటీఐ, డిగ్రీ ఉత్తీర్ణులై, డిప్లొమో, బీటెక్ పూర్తి చేసిన 30 ఏళ్లలోపు పురుష అభ్యర్థులు అర్హులన్నారు. డిప్లొమో, బీటెక్ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.13,200 జీతం, రూ.2 వేలు అటెండెన్స్ బోనస్, ఉచిత భోజనం, రవాణా సౌకర్యం కల్పిస్తారన్నారు. ఆసక్తిల అభ్యర్థులు ఈనెల 11వ తేదీ బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో సర్టిఫికెట్స్ జెరాక్స్‌లతో హాజరుకావాలని పీడీ లచ్చారావు వివరించారు.

మద్యం తాగి బైక్ నడిపిన వారికి జైలు, జరిమానా

కాకినాడ లీగల్: మద్యం తాగి బైక్ నడిపిన కేసుల్లో 13 మందికి రెండు రోజులు చొప్పున జైలు, 11 మందికి రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ కాకినాడ మూడో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ డి.శ్రీదేవి తీర్పు చెప్పారు. కాకినాడ ట్రాఫిక్-1,2 స్టేషన్ పరిధిలో పోలీసులు తనిఖీలు నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. సోమవారం 24 మంది నిందితులను కోర్టులో హాజరుపర్చారు. నిందితులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

ఇళ్లస్థలాలు కేటాయించాలని ధర్నా



ఏలేశ్వరంలో ధర్నా చేస్తున్న వినోద్‌మిశ్రా పార్టీ శ్రేణులు

ఏలేశ్వరం: పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరుతూ పట్టణంలో సోమవారం ధర్నా నిర్వహించారు. సీపీఐ(ఎంఎల్) వినోద్ మిశ్రా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రధాన రహదారిపై ధర్నాచేసి నిరసన తెలిపారు. పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కొశిరెడ్డి గణేష్ మాట్లాడుతూ ఏలేరు ప్రాజెక్టు మిగులు భూమి పేదలకు పంచాలని గతంలో హైకోర్టుకు ఆశ్రయించామన్నారు. హైకోర్టు స్థలాలు కేటాయించాలని ఆదేశాలు జారీ చేయగా గత ప్రభుత్వంలో పలువురికి ఇళ్ల స్థలాల పట్టాలు అందించామన్నారు. మిగిలిన పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గండేటి నాగమణి, గుమ్మడి పాదాలమ్మ, కందుల వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి బైక్ నడిపిన వారికి జైలు, జరిమానా

కాకినాడ లీగల్: మద్యం తాగి బైక్ నడిపిన కేసుల్లో 13 మందికి రెండు రోజులు చొప్పున జైలు, 11 మందికి రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ కాకినాడ మూడో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ డి.శ్రీదేవి తీర్పు చెప్పారు. కాకినాడ ట్రాఫిక్-1,2 స్టేషన్ పరిధిలో పోలీసులు తనిఖీలు నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. సోమవారం 24 మంది నిందితులను కోర్టులో హాజరుపర్చారు. నిందితులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు

కరప: స్నేహితురాలి పుట్టినరోజు వేడుకకు వెళ్లిన విద్యార్థిని ఇంటికి తిరిగిరాకపోవడంతో ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు కరప పోలీసులు తెలిపారు. కరపలో నివాసం ఉంటున్న బంజారా లీలకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. ఆమె పెద్ద కుమార్తె పాయల్ కరప హైస్కూల్లో 9వ తరగతి చదువుతోంది. ఆమె ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో హైస్కూల్లో చదువుతున్న స్నేహితురాలు పుట్టినరోజు వేడుకకు వెళుతున్నట్టు ఇంటి వద్ద చెప్పి వెళ్లింది. తర్వాత ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో కరప, పరిసర గ్రామాల్లో గాలించినా కనబడకపోవడంతో సోమవారం తల్లి లీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై టి.సునీత కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జనసేనలో మట్టి యుద్ధం..!

- మట్టి దోపిడీలో నేతల ఆధిపత్యపోరు
- చొక్కాలు చించుకున్న జనసేన నేతలు
- కూటమిలో కొత్త రకం కయ్యం
- నేతల తీరుపై మండిపడుతున్న ప్రజానీకం



జనసేనలో మరో వర్గం దాడి చేయడంతో చిరిగిన చొక్కాతో జనసేన నేత కురుమళ్ల రాంబాబు



పిఠాపురం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో జనసేన ఇరువర్గాల నేతలు

పిఠాపురం: పిఠాపురంను భారత దేశం కన్నెత్తి చూసేలా అభివృద్ధి చేస్తానని చెప్పిన నియోజకవర్గ ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాటలు మరో రూపంలో నిజం చేస్తున్నారు ఆ పార్టీ నేతలు. పిఠాపురంలో అభివృద్ధి మాట అటుంచితే వివాదాలతో మొత్తం ఇదేనా అభివృద్ధి అనేలా రాష్ట్రంలోని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఏదైతే మట్టి మాఫియా దానిని మట్టికరిపిస్తామంటు పిఠాపురం నడిబొడ్డులో అధినేత పవన్ కల్యాణ్ చెప్పారో అదే మట్టి మాఫియాను ప్రోత్సహిస్తుండటంతో నియోజకవర్గ జనసేన నేతల తీరును దుయ్యబడుతున్నారు స్థానికులు.

చెప్పేవి నీతులు తవ్వేవన్నీ గోతులు

మట్టి మాఫియా అంటు ప్రతిపక్ష పార్టీలపై విరుచుకుపడిన జనసేన నేతలు ఇప్పుడు మాఫియా డాన్‌లుగా మారితే ఆపార్టీ అధినేత నిమ్మకుండిపోవడం పట్ల ప్రజలు చీదరించుకుంటున్నారు. ఎదుటి వారిని వేలెత్తి చూపిస మీ నేతలే మాఫియా చేస్తుంటే ఏమి చేస్తున్నారంటు పవన్‌ను ప్రశ్నిస్తున్నారు. పిఠాపురం మండలం ఎఫ్‌కేపాలెం పాపిడిదొడ్డి చెరువు మట్టి తవ్వకాల విషయంలో జనసేన నేతలు చొక్కాలు చింపుకుని రోడ్డున పడి పోలీసులకు ఫిర్యాదులు చేసుకోవడం కూటమి నేతల కొత్త కయ్యానికి ఆజ్యం పోసాయి. మరోవైపు కొత్తపల్లి మండలంలో బొండుమట్టి అక్రమంగా తరలించేస్తున్నారంటు అదే కూటమిలో భాగస్వామి అయిన మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ బహిరంగంగా ఆరోపణలు చేశారు.

ఇరు వర్గాల కొట్లాట

మరుసటి రోజే పిఠాపురం మండలం ఎఫ్‌కేపాలెం పాపిడిదొడ్డి చెరువు మట్టి తవ్వకాల విషయంలో జనసేన నేతలు కురుమళ్ల రాంబాబు, రాంప్రసాద్‌లు ఇతర నాయకులు మట్టి తవ్వకాలు జరుపుతున్న చెరువులోనే కొట్టుకోవడం చొక్కాలు చించుకుని రోడ్డున పడడం చూసిన జనం ఇదేనా అభివృద్ధి అంటే అంటు నవ్వుకున్నారు. రైతులకు పంట పొలాలను ఎత్తు చేసుకోడానికి అంటు మట్టి తవ్వకాలకు అనుమతులు ఇస్తే ఇటుక బట్టీలకు మట్టి తోలడానికి అంటు జనసేన నేత కురుమళ్ల రాంబాబు బహిరంగంగా చెప్పడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ తనను ఇటుక బట్టీలకు మట్టి సక్రమంగా వెళ్లడం లేదని మట్టి తవ్వకాల దగ్గరకు వెళ్లి దగ్గరుండి ఇటుక బట్టీలకు మట్టిని తరలించే పనిని దగ్గరుండి చూడమన్నారని జనసేన నేత కురుమళ్ల రాంబాబు పత్రికా ముఖంగా చెప్పడం చూస్తే మట్టి మాఫియాను నియోజకవర్గ నేతే ప్రోత్సాహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి.

వర్మతో పోరు

పరస్పరం దాడులు చేసుకుని ఇరు వర్గాలు పోలీసులకు ఫిర్యాదు చేస్తే కురుమళ్ల రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు పైనే కేసు నమోదు చేయాలని నియోజకవర్గ నేత పోలీసులకు చెప్పినట్టు వేరే వర్గం మండిపడుతోంది. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి కొమ్ము కాస్తు ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న వారిపై కేసులు పెట్టేలా ఆ నేత ప్రోత్సాహిస్తున్నారని మరో వర్గం జనసేన నేతలు ఆరోపిస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు కూటమిలో జనసేన టీడీపీ మధ్య వర్గవిభేధాలు రచ్చకెక్కగా ఇప్పుడు మట్టి తవ్వకాల నేపధ్యంలో జనసేన నేతలు రోడ్డున పడడంతో కూటమిలో కొత్తరకం కయ్యానికి నాంది పలికారంటున్నారు. ఏదమైనా ఎన్నికలకు ముందు నుంచి ప్రారంభమైన కూటమి నేతల వర్గ విభేధాలు ప్రతీ విషయంలోను రచ్చకెక్కుతుండగా ప్రస్తుతం మట్టి తవ్వకాల విషయంలో మరోసారి బహిర్గతమయాయ్యి. అధినేత మట్టి మాఫియా అంతు చూస్తామంటు ప్రకటిస్తే ఆపార్టీ నేతలే మట్టి తవ్వకాలకు ఎగబడడం చూసిన జనం మాత్రం పలు రకాలుగా ఎద్దేవా చేస్తున్నారు. ప్రస్తుతం పిఠాపురం నియోజకవర్గంలో జనసేన నేతలు రైతులకు మేలు చేస్తున్నామన్న ముసుగులో బట్టీలకు మేలు చేస్తున్న విషయం ఆపార్టీ నేతలే బహిరంగంగా బయటపెట్ట డాన్ని చూసిన రైతలు జనసేన నేతలపై మండిపడుతున్నారు. ఇదేనా మీరు రైతులకు చేసే మేలు అంటు జనసేన నేతలను దుయ్యబడుతున్నారు.

మానవత్వం చాటుకున్న పోలీసులు



వాకపల్లి చిన్నరాజులును కాకినాడ వృద్ధాశ్రమంలో చేర్పిస్తున్న ట్రాఫిక్ సీఐ గరగారావు

సామర్లకోట: ఒంటరిగా జీవిస్తూ స్వతహగా తన పనులు చేసుకోలేని 67 సంవత్సరాల వృద్ధుడిని ట్రాఫిక్ ఎస్సై అడపా గరగారావు సోమవారం కాకినాడ వృద్ధాశ్రమంలో చేర్పించారు. ప్రతిపాడుకు చెందిన వాకపల్లి చిన్నరాజులు ఒంటరితనంతో బాధపడుతున్న విషయాన్ని గమనించిన డీఎస్పీ డి.శ్రీహరిరాజు సూచనల మేరకు ట్రాఫిక్ ఎస్సై చొరవ తీసుకొన్నారు. గాంధీనగర్‌లోని జానవల్లి స్వచ్ఛంద సేవా సంస్థలో చేర్పించడానికి సంస్థ మేనేజరుతో మాట్లాడారు. ఆ మేరకు అవసరమైన పత్రాలను అందజేశారు. ట్రాఫిక్ ఎస్సై గరగారావు చేస్తున్న సేవలను పలువురు ప్రశంసించారు. ఇటీవల పట్టణ పరిధిలో సుమారు 120 మంది ఆటో డ్రైవర్లకు ఆయన యూనిఫారం అందజేసిన విషయం విధితమే.

ఇంటింటికీ రేషన్ అందించాలని ధర్నా



రేషన్ సరకులు ఇంటి వద్దకే ఇవ్వాలని సామర్లకోటలో సీపీఎం నాయకుల ధర్నా



సామర్లకోట తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

సామర్లకోట: గత ప్రభుత్వం మాదిరిగానే రేషన్ సరకులను ఇంటి వద్దకే అందజేయాలని కొరుతూ సీపీఎం నాయకులు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. నాణ్యత కలిగిన బియ్యం ఇంటి వద్దకే ఇవ్వాలని, బియ్యం అక్రమ రవాణాకు చెక్ పెట్టాలని నినాదాలు చేశారు.

సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు మాట్లాడుతూ గతంలో మాదిరిగానే ఇంటి వద్దకే రేషన్ సరకులు చేరే విధంగా చేయాలన్నారు. రేషన్ సరకుల కోసం పట్టణానికి దూరంగా ఉన్న కోదండ రామపురం నుంచి ఐదు కిలోమీటర్లు, అమ్మాణమ్మ అపార్టుమెంట్ నుంచి మూడు కిలో మీటర్ల మేర ఎండలో నడిచి వెళ్లి సరకులు తెచ్చుకొవలసిన పరిస్థితుల కారణంగా సమస్యలు ఏర్పడుతున్నాయని కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 60 ఏళ్ల దాటిన వారికి ఇంటి వద్దకే సరకులు ఇవ్వాలనే ఆదేశాలు ఉన్నా, కొంత మంది రేషన్ డీలర్లు వృద్ధులు ఇళ్ల వద్దకు వచ్చి వేలి ముద్రలు వేయించుకొని సరకులకు రేషన్ షాపు వద్దకు ఎవరినైనా పంపాలని సూచిస్తున్నారని మండిపడ్డారు. దీంతో ఒంటరిగా ఉన్న వృద్ధులు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆరోపించారు. తక్షణమే చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు. రేషన్ సరకులు ఇంటి వద్దకే ఇవ్వాలని తహసీల్దార్ కొవ్వూరి చంద్ర శేఖరరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కరణం గోవిందరాజు, బాలం శ్రీనివాసు, బాలం సత్తిబబు, బత్తుల బాలాజీ, కొత్తూరు తులసీదాసు, బాలం హరి, సీహెచ్ మహేష్‌లు పాల్గొన్నారు.

ఏలేరులో కాలుష్య జలాలు



కాలుష్య జలాలతో సామర్లకోట మీదుగా ప్రవహిస్తున్న ఏలేరు కాలువ

- నీరు నల్లగా మారి, వెదజల్లుతున్న దుర్వాసన
- పశువులకు నీరు లేక విల విల
- పట్టించుకోని పొల్యూషన్ అధికారులు

సామర్లకోట: పెద్దాపురం మండల పరిధిలో ఉన్న వివిధ పరిశ్రమల వ్యర్థ జాలలను ఏలేరు కాలువలోనికి నేరుగా విడిచి పెడుతున్నారు. దాంతో ఏలేరు కాలువ వెంబడి భరించలేని చెడు వాసన వస్తుంది. పరిశ్రమల నుంచి కాలుష్య జలాలు విచ్చలవిడిగా విడిచి పెడుతున్నా అధికారులు పట్టించుకొవడం లేదు. ఏలేరు కాలువలో నీరు సామర్లకోట, చంద్రం పాలెం కాపవరం, పవర, పండ్రవాడ, నవర, తమ్మారం, పెనుమర్తి, నేమాం మీదుగా ఏలేరు కాలువలో నీరు సముద్రంలోకి కలుస్తుంది. ఆయా గ్రామాలలోని రైతులకు చెందిన పశువులు ఏలేరు కాలువలో నీటిని తాగునీరుగా ఉపయోగించుకొంటాయి. భరించలేని చెడు వాసనతో కాలుష్య జలాలతో ఏలేరు కాలువ నిండి పొవడంతో పశువులకు నీరు అందక పశువులు విలవిలాడి పొతున్నాయని ఆయా గ్రామాలకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రసాయిన వ్యర్థ పదార్థాలతో నిండిన ఏలేరు కాలువలోనికి దిగిన పశువుల కాళ్లకు పుండ్లు పడిపొతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాలుష్య జలాలను నివారించాలి

ఏలేరు కాలువ నీటిని రైతులు ఎక్కువగా పంట సాగుకు, పశువులకు ఉపయోగిస్తుంటారు. ఈ కాలువ పెద్దాపురం మండలంలోకి వచ్చే సరికి కాలుష్య జలాలతో నిండిపొయి మండలం పరిధిలో అనేక గ్రామాల మీదుగా పవాహిస్తుంది. కాలుష్యం కారణంగా పశువులకు తాగునీరు లేని పరిస్థితి ఏర్పడింది. అనేక గ్రామాల్లో నీటి తొట్టిలు ఏర్పాటు చేసినా వాటిలోను నీరు నింపే నాధుడు కనిపించడం లేదు.



ఎం చక్రవర్తి, మాజీ సర్పంచ్, కాపవరం

పంచారామ క్షేత్రంలో పూజలు

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రంలో స్వామి వారికి ప్రీతికరమైన రోజు జేష్ఠ మాసం, త్రయోదశి సోమవారం కావడంతో ఉప ఆలయాలోను అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునుంచే స్వామి వారిని దర్శించుకొవడానికి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి స్వామి వారిని అమ్మవారిని ఉప ఆలయాలను దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంబం వద్ద ఉన్న శివలింగానికి పాలు, ఆలయ పుష్కరణిలో నీటితో స్వయంగా అభిషేకాలు చేశారు. ఆలయ పండితులు వేమూరి సోమేశ్వరశర్మ, అల్లకి రాజ్‌గోపాల్ శర్మ, సన్నిధిరాజు వెంకన్న, శ్రీకాకుళపు సత్యనారాయణ మూర్తి, వినయ్, చెరుకూరి రాంబాబులు పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. పూజలు అనంతరం స్వామి వారికి అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేశారు.



సామర్లకోట పంచారామ క్షేత్రంలోని కుమారా రామభీమేశ్వరస్వామి



పంచారామ క్షేత్రంలోని స్వామి వారి దేవేరి బాలాత్రిపుర సుందరి

మత్స్యకార పేటల్లో మౌలిక సదుపాయాలు కరవు

కాకినాడ సిటీ: పట్టణంలోని మత్స్యకార పేటల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో టీడీపీ ఎమ్మెల్యే, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు విఫలమయ్యారని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ విమర్శించారు. కాకినాడ పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ పూర్తిగా నెరవేర్చలేకపోయిందన్నారు. ఎన్నికలకు ముందు పవన్ కల్యాణ్ ఇంటింటికీ కుళాయి వేయిస్తామని ఇచ్చిన హామీ అమలు కాలేదన్నారు. మత్స్యకారుల పేటల్లో ప్రజలు నేటికీ కుళాయిలు లేకపోవడంతో వాటర్ ట్యాంకర్లపై ఆధారపడుతున్నారన్నారు. కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) పలు దఫాలు ఎన్నికైనా నేటికీ మత్స్యకార ప్రజల జీవితాలు ఏమాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 30న కాకినాడ కలెక్టరేట్ వద్ద మత్స్యకారులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెరిగిన ధరలు, అధిక పన్నుల భారానికి తగ్గించాలని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీపీఐ ఉమ్మడి జిల్లా కార్యదర్శి శివకోటి రాజు, శ్రీను, ప్రేమ్ కుమార్, వి మంగ, వరలక్ష్మి పాల్గొన్నారు.

షైనింగ్ స్టార్ అవార్డుల ప్రదానం



షైనింగ్ స్టార్ అవార్డును అందుకున్న చిడతా శివలక్ష్మి

సామర్లకోట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన చిడతా శివలక్ష్మి సోమవారం షైనింగ్ స్టార్ అవార్డును అందుకుంది. జూనియర్ కళాశాలలో ఒకేషనల్ సీజీటీ గ్రూప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి 1,000 మార్కులకు 962 మార్కులు సాధించడంతో అవార్డుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ చంద్రు లీలాశ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ షాన్ మోహన్ సగలి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఐ.శారద ప్రతిభా అవార్డులు అందుకున్న విద్యార్థులను అభినందించారు. ఆమె గతంలో సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేయడంతో సామర్లకోట విద్యార్థిని శివలక్ష్మిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతీ ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకొని మంచి మార్కులు సాధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

గండేపల్లి: జేష్ఠ శుద్ధ త్రయోదశి సోమవారం సందర్భంగా తాళ్లూరులో రామ లింగేశ్వరస్వామి వారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం పంచామృతాభిషేకాలు, పుష్పార్చన, నీరాజన మంత్ర పుష్పాలు, పరిసర ప్రాంత భక్తులు పూజలో పాల్గొనగా ప్రసాద వితరణ చేశారు.

ఉక్కు ప్రైవేటీకరణను సహించం

తుని: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మణిహారం, ఎంతోమంది యువకుల ప్రాణ త్యాగాల ఫలితంగా సాధించుకున్న స్టీల్ ప్లాంటును కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోమని సీఐటీయూ కార్మిక నేత సక్కెళ్ల శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం తునిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 ఏళ్ల నుంచి స్టీల్ ప్లాంటును ప్రైవేటీకరణ చేసే దుర్మార్గపు ఆలోచనలోనే ఉందన్నారు. రోజుకోమాట, పూటకోమాట మాట్లాడుతూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. ప్రైవేటీకరణ చేయకుండా అడ్డుకుంటామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం గడిచినా పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించకోకపోతే కార్మికులు, ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐటీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

కారు- లారీ ఢీ



తమ్మయ్యపేట వద్ద కారును ఢీకొన్న లారీ

తొండంగి: మండలంలోని బెండపూడి శివారు తమ్మయ్యపేట జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారులో ప్రయాణీకులకు పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం విశాఖకు చెందిన నలుగురు వ్యక్తులు విజయవాడకు వెళ్తున్నారు. ఈ క్రమంలో వారి కారు తమ్మయ్యపేటకు చేరుకునే సరికి వెనుక వస్తున్న లారీ కారుని వేగంగా ఢీ కొట్టడంతో ఒక్కసారిగా రహదారిపై అడ్డంగా కారు తిరిగి ఆగిపోయింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న నలుగురు స్వల్ప గాయాలతో బయటపడగా ప్రాణాపాయం తప్పిందని వారు తెలిపారు. ఘటనపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై జగన్మోహన్‌రావు పేర్కొన్నారు.

నేరాల నియంత్రణకు సహకరించండి



లోవకొత్తూరులో నేరాల నియంత్రణ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ చెన్నకేశవరావు

తుని రూరల్: పెరిగిన టెక్నాలజీ దృష్ట్యా నేరాలను అదుపు చేసేందుకు పోలీసులకు ప్రజలు సహకరించాలని తుని రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.చెన్నకేశవరావు అన్నారు. సోమవారం తుని మండలం లోవకొత్తూరులో కాకినాడ జిల్లా ఎస్పీ జి.బింధుమాధవ్ ఆదేశాలు మేరకు జూదం, బెట్టింగ్, రోడ్డు ప్రమాదాలు, వివిధ నేరాలు నివారణపై గ్రామస్తులకు, యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు అనేక రూపాల్లో అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. యువత జాగ్రత్తగా ఉండాలని బెట్టింగులు, జూదాలు, ఆన్‌లైన్ జూదాలు, డ్రగ్స్, దొంగతనాల జోలికి వెళ్లొద్దన్నారు. మోసపోయిన తర్వాత బాధపడేకంటే ముందుగానే మేల్కొనాలన్నారు. నేరాలకు పాల్పడేవారిపై పోలీసులు నిఘా ఉంచారన్నారు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరించినా, నేరాలపై ముందస్తు సమాచారం ఉన్నా గ్రామస్తులు, యువకులు పోలీసులకు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

లోవలో అసాంఘిక కార్యకలపాలపై ఉక్కుపాదం

ఆషాడమాసం సందర్భంగా తలుపులమ్మ అమ్మవారి లోవదేవస్థానంలో జరిగే ఉత్సవాల్లో జూదాలు, పేకాట, గుండాట వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సీసీ కెమెరాలు, శక్తియాప్‌పై పనితీరుపై వివరించారు. ట్రైనీ డీఎస్పీ సీహెచ్.జీవన, రూరల్ ఎస్సై బి.కృష్ణమాచారి, నాయకులు పాల్గొన్నారు.